DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, సెప్టెంబర్ 12, 2025



# పోరాటమే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి

3లో

- వర్గ పోరాటాలు కొనసాగించడం ద్వారా ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు
- ప్రపంచం గర్వించదగ్గ మేధావి కామ్రేడ్ ఏచూరి: ఏజే రమేష్



# వణికిస్తున్న విష జ్వరాలు

- వేగంగా వ్యాప్తి చెందుతున్న సీజనల్ వ్యాధులు
- దగ్గు లేదా తలనొప్పి మొదలై జ్వరంగా మార్పు
- అది తీవ్రమై నొప్పులు.. మంచంలోనే రోగులు
- టెస్టుల్లో ఎక్కువశాతం విష జ్వరాలుగా నిర్ధారణ
- ఆస్పత్రుల్లో అధికంగా ఓపీ జ్వరం బాధితులే
- స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన
- పెద్ద ఎత్తున నమోదవుతున్న డెంగీ, మలేరియా కేసులు
- అంతంతమాత్రంగానే ఫీవర్ సర్వే



వివరాలు 2లో

వాతావరణంలో వస్తున్న మార్పులతో మండలంలోని పలు గ్రామాల్లో జ్వరాలు ప్రారంభమయ్యాయి. ఉష్ణోగ్రతల్లో తేడాలతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. మొన్నటిదాక వర్షాలు, వరదలతో అల్లాడిన ఉమ్మడి ఖమ్మ జిల్లా ప్రజానికానికి ఇప్పుడు వైరల్ వర్రీ పట్టుకుంది. ఇటీవల కురిసిన వర్షాలు, వరదలతో సీజనల్ వ్యాధుల విజృంభణ పెరగడంతో బాధితులు తలలు పట్టుకుంటున్నారు. గత మూడు నెలల్లోనే డెంగీ, ఒక మలేరియా కేసులు అధికంగా నమోదయ్యాయి. అంతేగాకుండా మారుమూల పల్లెల్లో జ్వరాల బెడద కనపడుతోంది. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వే అంతంత మాత్రం గానే నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. .

డీడీ9 వార్త, ఖమ్మం

## మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

- యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు
- ఉన్నత లక్ష్యాల సాధనకై కృషి చేయాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

3లో



## కరోనాతో ఆనాడు.. కాంగ్రెస్ తో ఈనాడు

- తెలంగాణలో సంక్షోభం
- వై సతీష్ రెడ్డి రెడ్కో మాజీ చైర్మన్



6లో

## మేడారం జాతరలో ఇబ్బందులు రావొద్దు

- అన్ని శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నివేదిక సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

5లో

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## గిరి బిడ్డల ఆరోగ్యంకై నేనున్నా..

- భరోసా ఇచ్చిన ఐటీడీఏ పీవో రాహుల్
- 115 విద్యాసంస్థల్లో రూ.13 లక్షల విలువైన మెడికల్ కిట్లు ఏర్పాటు



4లో






# వణికిస్తున్న విష జ్వరాలు

**వాతావరణంలో వస్తున్న మార్పులతో మండలంలోని పలు గ్రామాల్లో జ్వరాలు ప్రారంభమయ్యాయి. ఉష్ణోగ్రతల్లో తేడాలతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. మొన్నటిదాక వర్షాలు, వరదలతో అల్లాడిన ఉమ్మడి ఖమ్మ జిల్లా ప్రజానికానికి ఇప్పుడు వైరల్ వర్రీ పట్టుకుంది. ఇటీవల కురిసిన వర్షాలు, వరదలతో సీజనల్ వ్యాధుల విజృంభణ పెరగడంతో బాధితులు తలలు పట్టుకుంటున్నారు. గత మూడు నెలల్లోనే డెంగీ, ఒక మలేరియా కేసులు అధికంగా నమోదయ్యాయి. అంతేగాకుండా మారుమూల పల్లెల్లో జ్వరాల బెడద కనపడుతోంది. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వే అంతంత మాత్రం గానే నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. .**

**డీడీ9 వార్త, ఖమ్మం**

## సీజనల్ వ్యాధులు ఇవే

గ్రామాలలో డ్రైనేజి సౌకర్యాలు లేకపోవడంతో రోడ్లపైనే మురికినీరు నిలుస్తుంది. దీంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడే ప్రమాదం ఉంది. తలనొప్పి, గొంతునొప్పి, మలేరియా, టైఫాయిడ్, చికెన్‌గున్యా, విషజ్వరాలు, డెంగ్యూ, బోదకాలు వంటివి ప్రబలే అవకాశాలున్నాయి.

- వేగంగా వ్యాప్తి చెందుతున్న సీజనల్ వ్యాధులు
- దగ్గు లేదా తలనొప్పి మొదలై జ్వరంగా మార్పు
- అది తీవ్రమై నొప్పులు..మంచంలోనే రోగులు
- టెస్టుల్లో ఎక్కువశాతం విష జ్వరాలుగా నిర్ధారణ
- ఆస్పత్రుల్లో అధికంగా ఓపీ జ్వరం బాధితులే
- స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన
- పెద్ద ఎత్తున నమోదవుతున్న డెంగీ, మలేరియా కేసులు
- అంతంతమాత్రంగానే ఫీవర్ సర్వే

### దోమలను అరికట్టే విధానం :

**ఇళ్ళలోని మంచినీటి తొట్లలో నీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈగలు, దోమ లు ముసరకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో వేస్ట్ ఆయిల్ స్ప్రే చేయాలి. దోమ తెరలను తప్పని సరిగా ఉపయోగించాలి. గ్రామాలలో మురికి నీరు నిల్వ ఉండకుండా, లార్వా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.**

### జ్వరం :

మనిషి సాధారణ శరీర ఉష్ణోగ్రత 98.6 డిగ్రీలుగా ఉంటుంది. 100 డిగ్రీలు ఉంటే స్వల్పంగాను, 102 డిగ్రీలు లోపు ఉంటే సాధారణ జ్వరంగాను, 104 డిగ్రీలు దాటితే ప్రమాదకరమైన జ్వరంగాను పరిగణించాలి.

### డెంగ్యూ లక్షణాలు

మనిషికి 104 డిగ్రీలు జ్వరం వస్తే తలనొప్పి, కడుపునొప్పి, కీళ్ల నొప్పి, కండరాల నొప్పులు, చర్మంపై ఎర్రటి దద్దుల్లు వస్తాయి. జ్వరం 105 డిగ్రీలకు చేరుకుంటే రోగి కోమాలోకి వెళ్ళిపోయే పరిస్థితి ఏర్పడుతుంది.

### విష జ్వరాలు :

ఒళ్ళు నొప్పులు, జలుబు, తుమ్ములతో జ్వరం వస్తుంది. వారం రోజుల పాటు జ్వరం తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది. తలనొప్పి, చలి, నీరసం విష జ్వరాల ప్రధాన లక్షణం.

### మలేరియా :

మలేరియా వ్యాధికి ముందు జ్వరం లక్షణాలు కనిపిస్తాయి. సాయంత్రం కాగానే జ్వరం తగ్గుతుంది. విపరీతంగా చలి, వణుకు వస్తాయి. చేతులు, కాళ్ళు తిమ్మిర్లుగా ఉంటాయి. వాంతులు, విరేచనాలు అవుతూ ఆకలి సరిగా ఉండదు. మనిషి పూర్తిగా నీరసిస్తాడు.

### ఇవీ లక్షణాలు..

దగ్గు లేదా తలనొప్పి మొదలవుతుంది. ఆ లక్షణాలు తీవ్రమై నెమ్మదిగా జ్వరం వస్తుంది. ఆ తర్వాత రెండు మూడు రోజులకే ఆ జ్వరం మరింత తీవ్రమవుతుంది. మంచం మీద నుంచి లేవలేని స్థితి ఏర్పడుతుంది. ఈ లక్షణాలతో ఉన్నవారికి టెస్టులు చేస్తే విషజ్వరాలు తగిలినట్టు తేలుతోంది. డెంగీ ఎఫెక్ట్ రక్తంలో ఉండే ప్లేట్‌లేట్స్, తెల్లరక్త కణాలపై ప్రభావం కనిపిస్తుంది. తొలుత తెల్లరక్త కణాల సంఖ్యను తగ్గించడంతో పాటు ప్లేట్ లేట్స్ శాతాన్నీ పూర్తిగా తగ్గించేస్తుంది. దీంతో శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి శరీరం మరింత బలహీనపడిపోతుంది. ఇలాంటి సమయంలో నిర్లక్ష్యం చేస్తే ప్లేట్‌లేట్స్ సంఖ్య మరింతగా తగ్గిపోయి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లే ప్రమాదం ఉంది. కాబట్టి సాధారణ జ్వరమే కదా అని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యం చేయించుకుంటే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దగ్గు లేదా తలనొప్పి ప్రారంభమైనప్పుడే జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.



### అప్రమత్తంగా ఉండాలి: వైద్యులు

సాధారణంగా వర్షాకాలంలో ఫ్యాక్టరేబుల్ డిసీజెస్ (దోమకాటుతో వచ్చే వ్యాధులు), వాటర్ బాండరెబుల్ డిసీజెస్ (నీటివల్ల వచ్చే వ్యాధులు) వ్యాప్తి చెందుతాయి. ముఖ్యంగా వర్షాల వల్ల.. జలుబు, జ్వరం, దగ్గుతో పాటు వైరల్ ఫీవర్స్, ఫ్లూ వంటివే కాకుండా దోమకాటు వల్ల డెంగ్యు, మలేరియా, చికున్‌గున్య, కలుషిత ఆహారం, కలుషిత నీటి వల్ల.. డయేరియా, కామెర్లు, టైఫాయిడ్, హెపటైటిస్ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువ అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

# పోరాటమే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి

- **వర్గ పోరాటాలు కొనసాగించడం ద్వారా ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
- **ప్రపంచం గర్వించదగ్గ మేధావి కామ్రేడ్ ఏచూరి: ఏజే రమేష్**

**భద్రాచలం సెప్టెంబర్ 11 ( డిడి9 వార్త ):**

దేశంలో రోజురోజుకు పెరుగుతున్న మతోన్మాద శక్తులకు, వేగంగా విస్తరిస్తున్న కార్పొరేట్ రంగానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించడమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గురువారం స్థానిక చందర్‌రావు భవనంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గ పోరాటాలను కొనసాగించడం ద్వారా ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బీజేపీకి వ్యతిరేకంగా ఇండియా కూటమిని ఏర్పాటు చేయడంలో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారని, దీనివల్ల బీజేపీ ఒంటెద్దు పోకడలను గత పార్లమెంటు ఎన్నికల్లో కొంతమేర నివారించగలిగామని మచ్చ గుర్తు చేశారు. గత రెండు నెలల నుంచి పార్టీ చేపట్టిన మాస్ లైన్ కార్యక్రమంతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లగలిగామని, మాస్ లైన్ ద్వారా వచ్చిన సమస్యలపై వార్డు కమిటీల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి విజయాలు సాధించడం అభినందనీయమని మచ్చ అన్నారు.

ప్రపంచం గర్వించదగ్గ మేధావి కామ్రేడ్ ఏచూరి: ఏజే రమేష్

ప్రపంచం గర్వించదగ్గ మార్క్సిస్ట్ మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని, అటువంటి మహానాయకుడిని కోల్పోవడం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. ఏచూరికి ఉన్న అపారమైన అనుభవంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక కమ్యూనిస్టు దేశాలలో పర్యటించారని, కొన్ని సందర్భాలలో కమ్యూనిస్టు దేశాలకు అవసరమైన సలహాలు, సూచనలు కూడా ఏచూరి అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మించాలని, స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరాయంగా పోరాటాలను కొనసాగించాలని కోరారు. వీర తెలంగాణ పోరాట చరిత్రను మతోన్మాదులు వక్రీకరిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు నేటి నుంచి సెప్టెంబర్ 17 వరకు వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను వాడవాడలా నిర్వహించాలని ఏజే రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, బండారు శరత్ బాబు, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, నకరికంటి నాగరాజు, జీవనజ్యోతి, ధనకొండ రాఘవయ్య, కుంజా శ్రీను, అజయ్ కుమార్, కనక శ్రీ పాల్గొన్నారు.









# గ్రీన్ భద్రాద్రి సేవలు అందరికీ ఆదర్శం కావాలి

- **ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

**భద్రాచలం, సెప్టెంబర్ 11 (డిడి9):**

భద్రాచలాన్ని పచ్చదనంతో నింపే దిశగా గ్రీన్ భద్రాద్రి చేస్తున్న కృషి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని భద్రాచలం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ అన్నారు. ఈ రోజు స్థానిక సరస్వతి శిశుమందిర్‌లో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, స్వయంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు, పెళ్లిరోజులు వంటి ముఖ్య సందర్భాలలో మొక్కలు నాటి, బహుమతిగా ఇవ్వడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. గ్రీన్ భద్రాద్రి సంస్థ నిరంతరాయంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ప్రశంసనీయం అని, వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి హాజరైన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.శివ నాయక్ మాట్లాడుతూ, గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని మొక్కలు నాటే కార్యక్రమాలలో భాగస్వాములు అవుతామని తెలిపారు. గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత మాట్లాడుతూ, భద్రాచలాన్ని ఉద్యానవనంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్యనారాయణ, గౌరవ సలహాదారు పాకాల దుర్గాప్రసాద్, పాస్ట్ ప్రెసిడెంట్ కామిశెట్టి కృష్ణార్జునరావు, జీయర్ మఠం అధ్యక్షులు గట్టు వెంకటాచారి, పామరాజు తిరుమలరావు, ఇ.రంగారెడ్డి, రామరాజు, డా జి.శివరామకృష్ణ ప్రసాద్, రమేష్, సౌమ్య, శిశుమందిర్ పర్యవేక్షకురాలు గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

- **జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 11 (డిడి9):**




యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత లక్ష్యాల సాధనకై కృషి చేయాలని, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పిలుపునిచ్చారు.

పాల్వంచలోని (నవభారత్) KSM ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ, విద్యార్థులు, యువత డ్రగ్స్ మరియు గంజాయి వంటి మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా, తమ భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.

గంజాయి, డ్రగ్స్ వాడకం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని, జీవితాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల రహిత జిల్లానే లక్ష్యంగా పోలీసు శాఖ కృషి చేస్తోందని, గ్రామాల్లో, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని చెప్పారు. యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కమిటీలలో చేరి "యాంటీ డ్రగ్స్ సోల్జర్స్"గా సహకరించాలని పిలుపునిచ్చారు.

ర్యాగింగ్ ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని, ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రావు, ఎస్సై సుమన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగర గిరి ప్రీతం

**భద్రాచలం, సెప్టెంబర్ 11 (డిడి9):**

తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నగర గిరి ప్రీతం గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు.

ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూలమాల వేసి ఆలయంలోనికి ఆహ్వానించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. లక్ష్మీ తాయారమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న తర్వాత వేదపండితులు వేదమంత్రాలతో వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు.

ఆలయ అర్చకులు ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గిరి బిడ్డల ఆరోగ్యంకై నేనున్నానని భరోసా ఇచ్చిన ఐటీడీఏ పీవో రాహుల్

- **115 విద్యాసంస్థల్లో రూ.13 లక్షల విలువైన మెడికల్ కిట్లు ఏర్పాటు.**

**భద్రాచలం సెప్టెంబర్ 11 ( డిడి9 వార్త ):**

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో విద్యార్థుల ఆరోగ్య భద్రతపై భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ ప్రత్యేక దృష్టి సారించారు. గిరిజన విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా తక్షణమే వైద్యం అందించేందుకు రూ.13 లక్షల విలువైన మెడికల్ కిట్లను ఏర్పాటు చేశారు. ఐటీడీఏ పీవో తీసుకున్న ఈ ముందస్తు చర్యలు గిరిజన తల్లిదండ్రుల్లో హర్షం వ్యక్తమయ్యేలా చేశాయి.

**గిరి బిడ్డల కోసం ఐటీడీఏ పీవో దూరదృష్టి..**

ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఐఏఎస్ ఇప్పటికే గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే విద్యలో రాణిస్తున్న వారికి ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు కూడా నడుం బిగించారు. వర్షాకాలంలో పిల్లలు అనారోగ్యం బారిన పడితే వెంటనే చికిత్స అందేలా ఆయన ఒక కార్యాచరణ రూపొందించారు. దానిలో భాగంగానే, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 115 గిరిజన విద్యాసంస్థలకు మెడికల్ కిట్లను యుద్ధప్రాతిపదికన పంపిణీ చేశారు. ఇందులో ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టల్స్ ఉన్నాయి. ఈ మెడికల్ కిట్లలో హైట్ స్కేల్, వెయిట్ స్కేల్, థర్మామీటర్, ఐవీ స్టాండ్, బీపీ ఆపరేటర్, స్టెతస్కోప్, బ్యాండేజ్, టార్చ్, ప్లాస్టిక్ బాక్స్ వంటి అత్యవసర ఆరోగ్య పరికరాలను సమకూర్చారు. ఈ కిట్లు ఆయా సంస్థల్లో పనిచేసే ఏఎన్ఎంలకు ఎంతగానో ఉపకరిస్తాయని పీవో పేర్కొన్నారు.

**ఐటీడీఏ పీవోకు కృతజ్ఞతలు తెలిపిన అధికారులు, ఏఎన్ఎంలు..**












డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ మాట్లాడుతూ, ఐటీడీఏ పీవో రాహుల్ దృష్టికి మెడికల్ కిట్ల లేకపోవడంతో ఏఎన్ఎంలు పడుతున్న ఇబ్బందులను తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి అన్ని రకాల మెడికల్ పరికరాలతో కూడిన కిట్లను అందజేశారని తెలిపారు. అశ్వరావుపేట గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎం భూక్య మంగమ్మ మాట్లాడుతూ, గతంలో విద్యార్థులకు ఏదైనా అనారోగ్యం వస్తే ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు మెడికల్ కిట్లు అందజేయడంతో అక్కడే వైద్యం అందించవచ్చని అన్నారు. అశ్వరావుపేట గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎం ఇస్లావత్ మల్లిక కూడా ఐటీడీఏ పీవోకు కృతజ్ఞతలు తెలిపారు. బాలికలకు సంబంధించిన సమస్యలకు సరైన చికిత్స అందించడానికి ఈ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 115 గిరిజన విద్యాసంస్థల్లో దాదాపు 28 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారికి మంచి విద్యతో పాటు మంచి ఆహారం, ఆరోగ్య భద్రత కల్పించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భద్రాచలం ఐటీడీఏకు ఇలాంటి అధికారి ఉండటం వల్ల గిరిజన ప్రగతి సాధ్యమవుతుందని పలువురు ప్రశంసిస్తున్నారు.

# ఎస్సీల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- **స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కే ఎస్సీల ఓటు వేయాలి: తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం**

**భద్రాచలం సెప్టెంబర్ 11 ( డిడి9 వార్త ):**




స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా భద్రాచలంలోని తెలంగాణ టూరిజం హోటల్‌లో దళిత కాంగ్రెస్ ప్రజా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవి కుమార్ అధ్యక్షత వహించారు.

**కాంగ్రెస్ సమగ్ర పార్టీ: పొదెం వీరయ్య**

ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలు, కులాలు, మతాలు, జాతులు కలిసిన సమగ్ర పార్టీగా కాంగ్రెస్ నిలిచిందని తెలిపారు. అన్నదమ్ముల్లా, అక్కచెల్లెళ్లలా స్వేచ్ఛగా బతికే సమాజ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యంగా ఎస్సీల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ పెద్దపీట వేసిందని, వారికి లబ్ధి చేకూర్చే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని వివరించారు. రానున్న రోజుల్లో కూడా ఎస్సీల ఆర్థిక, సామాజిక స్థితిని బలోపేతం చేయడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

**ప్రతి ఎస్సీ ఓటు కాంగ్రెస్ పార్టీకే - ప్రీతం**

అనంతరం నాగరి గారి ప్రీతం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విస్తృతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి ఎస్సీ కుల సంఘ నాయకుడు, కార్యకర్త, ప్రజాప్రతినిధి ఈ దిశలో కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క ఎస్సీ ఓటు కాంగ్రెస్ పార్టీకే వేసి, సమాజ ఐకమత్యం, రాజకీయ బలం చాటి చెప్పాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ సెల్ విభాగ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు విశేషంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మేనత్తపై అల్లుడు కత్తితో దాడి

- **ఘటనాస్థలంలోనే మృతి**

**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 11 (డిడి9 వార్త):**

వెంకటాపురం మండలంలో కుటుంబ కలహాలు విషాదానికి దారితీశాయి. మేనత్తపై అల్లుడు కత్తితో దాడి చేసి హత మార్చిన ఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు, వి.ఆర్.కె.పురం పంచాయతీ పరిధిలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన కొండ గొర్ల ఎల్లక్క (55)ను, అదే గ్రామానికి చెందిన అల్లుడు కొండ గొర్ల విజయ్ కత్తితో పీక కోశాడు. ఒక్కసారిగా జరిగిన ఈ దాడిలో ఎల్లక్క తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ దారుణానికి కుటుంబ సమస్యలే కారణమని గ్రామస్థులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు. వెంకటాపురం సీఐ ముత్యం రమేష్, ఎస్ఐ తిరుపతిరావులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.




# అటవీ అమరవీరులకు ఘన నివాళులు




- **జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వెంకటాపురంలో ర్యాలీ, రక్తదాన శిబిరం.**

**వెంకటాపురం (నూగురు) సెప్టెంబర్ 11 ( డిడి9 వార్త ):**

జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అడవుల సంరక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వారిని స్మరించుకుంటూ వెంకటాపురం ఫారెస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఫారెస్ట్ ఆఫీస్ నుంచి ప్రధాన రహదారి మీదుగా సాగిన ఈ ర్యాలీలో అటవీ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఫారెస్ట్ ఆఫీసులో జరిగిన సభలో వెంకటాపురం రేంజ్ ఆఫీసర్ వంశీకృష్ణ మాట్లాడుతూ, అడవులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఉద్ఘాటించారు. అడవులను రక్షిస్తూ ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ వారికి తమ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటాపురం, వాజేడు మండలాల సెక్షన్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 9 మంది అటవీ శాఖ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్.ఓ. వంశీకృష్ణ, ఎఫ్.ఆర్.ఓ. చంద్రమౌళి, ఎఫ్.ఎస్.ఓ.లు దేవా, వంటకాల శ్రీనివాస్, చంద్రమోహన్, నారాయణ, జైసింగ్, మున్నా, అలాగే డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.





# డ్రోన్ రంగంలో భారీగా ఉపాధి అవకాశాలు





- **రిమోట్ పైలెట్ ఐవ ఆగ్రో ఇన్నోవేటివ్స్ డైరెక్టర్ ఎం సాయి కిరణ్**
- **ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్.**
- **డ్రోన్లపై భద్రాచలంలో విద్యార్థులకు అవగాహన సదస్సు.**

**భద్రాచలం సెప్టెంబర్ 11 ( డిడి9 వార్త ):**


మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా డ్రోన్ వినియోగం అన్ని రంగాల్లో విస్తరిస్తున్న నేపథ్యంలో, ఈ రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే జాన్ మిల్టన్ అన్నారు. గురువారం కళాశాల లైఫ్ సైన్స్, కంప్యూటర్ విభాగాల ఆధ్వర్యంలో "డ్రోన్/డ్రోన్ పైలట్ రంగంలో ఉపాధి అవకాశాలు" అనే అంశంపై ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో రిమోట్ పైలట్, ఐవా ఆగ్రో ఇన్నోవేటివ్స్ డైరెక్టర్ ఎం. సాయి కిరణ్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని, విద్యార్థులకు డ్రోన్ల వినియోగం, పైలట్ రంగంలో ఉన్న ఉపాధి అవకాశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మానవ ప్రవేశం లేని ప్రాంతాల్లోకి కూడా డ్రోన్లు ప్రవేశించగలుగుతాయని, వ్యవసాయం, పారిశ్రామిక రంగం, నిర్మాణ రంగం, ఎంటర్‌టైన్‌మెంట్, పబ్లిక్ సేఫ్టీ, జాతీయ విపత్తుల నిర్వహణ, రసాయనాల పిచికారీ, విత్తనాల ప్రసారం వంటి అనేక రంగాల్లో డ్రోన్ల వినియోగం విస్తృతంగా జరుగుతోందని తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణంలో విద్యార్థులకు డ్రోన్ పనితీరును ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి హవీలా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఏ. శ్రీను, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీమతి హిమజ, అధ్యాపకులు డాక్టర్ రాఘు సుమ, డాక్టర్ నాగ సమీర, డాక్టర్ కపిలభారతి, డాక్టర్ కిరణ్ కుమార్, సుధాకర్ రావు, ఇతర అధ్యాపకేతర సిబ్బందితో పాటు భద్రాచలంలోని వివిధ డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# మేడారం జాతర లో చిన్న ఇబ్బంది కూడా రావొద్దు

- **అన్ని శాఖ ల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నివేదిక సమర్పించాలి ::**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు,సెప్టెంబర్ 11,(డిడి9 వార్త):**



మేడారం జాతర కు సంబంధించిన పనులు భక్తులు సంతృప్తిగా అమ్మవార్లను దర్శించుకునేలా ఏర్పాట్లు చేయుటకు, అన్ని శాఖ ల అధికారులు జయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారం లోగా నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని మేడారం ఐటిడిఎ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిఆర్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ డబ్లూ ఎస్, రెవిన్యూ, ఫారెస్ట్, పోలీస్, విద్యుత్, శాఖ ల అధికారులు జయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారం లోగా నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి శాఖకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయేట్లు, పనులు క్షేత్ర స్థాయిలో ప్రారంభించెట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో జరిగిన మహా మేడారం జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. మేడారం సంబంధ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. సంబంధిత అధికారులు మేడారం లో క్షేత్ర స్థాయిలో ఉండాలని, పనుల పురోగతి పై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని అన్నారు. విధులు కేటాయించబడిన ఎఇ, డిఇలు మేడారం లోనే ఉండి, పనులు చేపట్టాలని, ఈఈలు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం క్షేత్ర సందర్శన చేసి, పనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. మేడారం జాతరకు సుమారు కోటి యాభై లక్షల పైగా భక్తులు రానున్నట్లు అంచనా ఉన్నట్లు, వన దేవతల పండుగ, వనంలో పండుగ, చుట్టూతా వనం, ప్రక్కనే వన్య ప్రాణులు కాబట్టి, వనాన్ని, వనంలోని ప్రాణులను కాపాడుకొనే దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ఈ ఓ వీరస్వామి , జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.






## కూలిన కల్వర్టు వద్ద ఆర్&బి హెచ్చరిక బోర్డులు

- **వెంటనే మరమ్మతులు చేయాలని సిపిఎం డిమాండ్**

**వెంకటాపురం, సెప్టెంబర్ 11 (డిడి9 వార్త):**

వెంకటాపురం-చర్ల ప్రధాన రహదారిపై రామచంద్రపురం ఆంజనేయ స్వామి గుడి గుట్ట సమీపంలో ఉన్న స్లాబ్ కల్వర్టు దెబ్బతింది. ప్రమాదాలు నివారించేందుకు ఆర్&బి శాఖ అధికారులు వెంటనే స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో వెళ్ళే వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాలని సూచించారు. ఈ నేపథ్యంలో మండల సిపిఎం కార్యదర్శి జ్ఞానం వాసు గురువారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అధిక లోడుతో ఇసుక లారీలు తరచుగా రాకపోకలు చేయడం వల్ల కల్వర్టులు బలహీనపడి కూలిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రత్యేక డైవర్షన్ ఏర్పాటు చేసి కొత్త కల్వర్టు నిర్మించాలని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే వెంకటాపురం-చర్ల-భద్రాచలం రహదారి పూర్తిగా ధ్వంసం కావడం, చల్లవాగు, రాళ్లవాగు వర్షాలతో రాకపోకలు అనేకసార్లు స్తంభించాయని గుర్తు చేశారు. యాకన్నగూడెం వద్ద రాళ్లవాగు వంతెన కూడా దెబ్బతిన్నదని పేర్కొంటూ, ఎన్హెచ్ 12 రహదారి పునరుద్ధరణకు రూ.100 కోట్ల నిధులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు విడుదల చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఇసుక లారీలను అడ్డుకుని ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు


# డ్రైనేజీ లేక ఇబ్బందులు..

- **రోగాల భారినపడుతున్న ప్రజలు...**

**కన్నాయిగూడెం, డిడి9వార్త :**

కన్నాయిగూడెం మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో అంతర్గత రోడ్లకు డ్రైనేజీలు లేక గ్రామాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఫలితంగా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో సరఫరా చేసే నల్లా నీరు, మిషన్ భగీరథ పైపుల ద్వారా వచ్చే త్రాగు నీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మండలంలోని ముప్పనపల్లి, గుర్రెవుల,రాజన్నపేట గ్రామాల్లో పైపు లైన్లు లీకేజీలు కావడంతో వరదనీరు తాగునీటి కులాయిల్లో సరఫరా జరిగి మండలం ప్రజలు వందల సంఖ్యలో వైరల్ ఫీవర్ భారిన పడుతున్నారు. గతంలో సుమారు కొంతమంది వరకు మృత్యువాతపడిన సందర్భాలు ఉన్నాయి. గ్రామంలో అక్కడక్కడ మిషన్ భగీరథ కులాయిలు బిగించిన అధికారులు పారిశుద్ధ్య పనులు చేయించినా గ్రామంలో చాలా వరకు నల్లాలకు ప్లాట్ ఫారాలు నిర్మించకపోవడంతో నీరు వదిలినప్పుడు వృధాగా పోవడంతో ఇళ్లలోని మురికి నీరు కాలువల్ల ప్రవహిస్తూ సైడ్ డ్రైనేజీలు లేక గుంటల్లో కలుషిత నీరు నిలిచి తాగునీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మండలంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు లేకపోవడంతో గ్రామపంచాయతీ అధికారులపై పాలకుల లేకపోవడం వారు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయి..వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలడం నిరుపేదలకు సకాలంలో వైద్యం అందకపోవడంతో అకాల మరణాలు చోటు చేసుకుంటున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి అంతర్గత రోడ్లకు డ్రైనేజీలు నిర్మించి తాగునీటి పైపులైన్లలో కలుషిత నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# భూ రికార్డులు ప్రమాణికంగా రూపొందించాలి

- **ప్రతి ఒక్క దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భూ రికార్డులను ప్రామాణికంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.**

**ములుగు,సెప్టెంబర్ 11,(డిడి9 వార్త ):**

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి సాదాబైనామాల దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, భూ పరమైన వివాదాలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యు సదస్సులో వచ్చిన సాదాబైనామ కు సంబందించిన దరఖాస్తులు ఎన్ని, అందులో ఎన్ని నోటీసులు జనరేట్ చేసి సర్వే ప్రక్రియ పూర్తి చేశారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి, పెండింగ్ కి గల కారణాలను కలెక్టర్ అన్ని మండలాల తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ పెండింగ్ ఉన్న మండలాల్లో ప్రత్యేక దృష్టి సారించి, వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీఓ లాగిన్ లో ఉన్న విరాసిత్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, పేరు, సర్ నెమ్ , తదితర పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని తెలిపారు

ప్రతి ఒక్క దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భూ రికార్డులను ప్రామాణికంగా రూపొందించాలని, అదేవిధంగా భూ భారతి అప్లికేషన్‌లో



నమోదవుతున్న సాదా బైనామాలు, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్, గ్రీవెన్స్ దరఖాస్తులు వాటి పరిశీలన, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# కరోనాతో ఆనాడు.. కాంగ్రెస్ తో ఈనాడు

- **తెలంగాణలో సంక్షోభం**
- **వై సతీష్ రెడ్డి రెడ్కో మాజీ చైర్మన్**

**హైదరాబాద్,సెప్టెంబర్ 11,(డిడి9 వార్త):**

రేవంత్ రెడ్డి ... సర్కారుకు హైకోర్టు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చిందని రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. చరిత్రాత్మకమైన తీర్పు చెప్పిన హైకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండిబీఆర్ఎస్ సోషల్ మీడియాను ఎలా అణచివేయాలని చూస్తోందన్నారు. రైతులు, నీళ్ల కష్టాలు చూపిస్తే తమని అణచివేయాలని చూశారని, హైడ్రా, మూసీ సమస్యలు చూపించినందుకు కేసులు పెట్టారన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియాను అణచివేస్తే ప్రజల బాధలు, సమస్యలు బయటకు రాకుండా ఉంటాయని ప్రభుత్వం భావించిందని ఆయన అన్నారు.

ఈ 20 నెలల్లో పోలీసు రాజ్యం ఎలా ఉంటుందో కాంగ్రెస్ చూపించిందన్నారు. ఒక పోస్ట్ ను రీపోస్ట్ చేసినందుకు కేసులు పెట్టిన చరిత్ర ఏ దేశంలోనూ లేదన్నారు. ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే పోలీసుల మనోభావాలు దెబ్బతినడం, వాళ్లు కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. శశిధర్ గౌడ్ పై నమోదైన మూడు కేసులు పోలీసులు ఫిర్యాదు చేసినవేనన్నారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుని.. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే.. పోలీసుల మనోభావాలు దెబ్బ తినడం ప్రపంచంలో ఎక్కడ జరగదు అన్నారు. శశిధర్ గౌడ్ రీ పోస్ట్ చేసిన దాంట్లో ఏముందని ఆయన ప్రశ్నించారు. 20% కమిషన్లు తీసుకుంటున్నది వాస్తవం కాదా అని అడిగారు. కాంట్రాక్టర్లు సెక్రెరియట్లో ధర్నాలు చేసింది నిజం కాదా ప్రశ్నించారు. కాంగ్రెస్ తెలంగాణకు పట్టిన పీడనో కాదో.. ప్రజలను అడుగుతే.. చెబుతారన్నారు. తెలంగాణ కరోనా వల్ల అప్పుడు. కాంగ్రెస్ వల్ల ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారన్నారు కరోనా వల్ల ఆనాడు సంక్షోభం వస్తే ఇప్పుడు కాంగ్రెస్ వల్ల వచ్చిందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇప్పటి వరకు 5000 కేసులు పెట్టారన్నారు. హైకోర్టు జడ్జిమెంట్ కాపీని సోషల్ మీడియా వారియర్స్ కు పంపిస్తామని, కేసులు అంటూ పోలీసులు వస్తే ఈ జడ్జిమెంట్ కాపీ తోనే వారికి దిమ్మతిరిగే సమాధానం చెప్పాలని సూచించారు. రేవంత్ రెడ్డి సర్కారు ఇకనైనా బుద్ధి తెచ్చుకునే పని చేయాలని సూచించారు ఫోకస్ పెట్టాలని సలహా ఇచ్చారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి నెల రోజులు నిఘా పెట్టి అరెస్టు చేసే వరకు డ్రగ్స్ రాకెట్ గురించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియలేదంటే ఇది చాలా సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. అలాంటి వాటిపై ఫోకస్ పెట్టకుండా కేవలం బి ఆర్ ఎస్ వాళ్ళు ఏం చేస్తున్నారు.. సోషల్ మీడియాలో ఏం పోస్టులు పెడుతున్నారని జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి రేవంత్ రెడ్డి నిగా పెడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కోసం పనిచేస్తున్న కొందరు పోలీసులు తమ తీరు మార్చుకోవాలని సూచించారు. పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించి అక్రమ కేసులు పెడితే వారి పైన కూడా కేసులు పెట్టేందుకు వెనకాడబోమని సతీష్ రెడ్డి హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో సోషల్ మీడియా కన్వీనర్ పార్టీ మీద జగన్మోహన్, బీఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యురాలు అడ్వకేట్ లలితా రెడ్డి, శశిధర్ గౌడ్(నల్ల బాలు), రంగినేని అభిలాష్ రావు, అనిల్ గౌడ్ పాల్గొన్నారు.